తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్

సోమవారం
04, మే, 2026

# అధికారులారా! నా వైపు ఒకసారి చూడండి

- స్థానికులను ఒప్పించి డ్రైనేజీ కాలువ తీయడంలో ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు ఫెయిల్యూర్
- ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన ప్రయోజనం లేదు

## వేడుకుంటున్న ఎస్సీ కమ్యూనిటీ హాల్



**వీపనగండ్ల, మే 4 (జనంసాక్షి) :** వీపనగండ్ల మండల కేంద్రంలోని దళిత వాడలో ఉన్న ఎస్సీ కమిటీ హాల్ ముందర ఆవరణలో మురుగునీరు చెడు వాసనతో పరిసర ప్రాంతవాసులు ఇబ్బంది పడుతున్నారు. స్థానికుల వివరాల ప్రకారం గత కొన్ని నెలల నుండి మురుగు వాసనకు భరిస్తున్న అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోవడంలేదని బాధపడుతున్నారు. జిల్లా కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో స్థానికుడు రంజిత్ అధికారులకు మొరపెట్టుకున్న ఎలాంటి చలనం లేదని బాధపడుతున్నారు. ఒకపక్క పెంట గుంపుల చెడు వాసనతో, మరోపక్క నడిరోడ్డు పైన మురుగునీరుతో రోగాల బారిన పడుతున్నామని మా ఆరోగ్యం అంటే అధికారులకు లెక్కలేదని అంటున్నారు.అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు గడ్డల రాముడు ఆధ్వర్యంలో సభ్యులు అందరూ కలిసి మన వాడ సమస్యను మనమే పరిష్కరించుకుందామని చాలాసార్లు చర్చించిన ఎలాంటి ప్రయోజనం లేకపోవడం, చుట్టుపక్కల నివాసితులకు అవగాహన లేకపోవడంతో మా స్థలాలు తగ్గిపోతాయని అనుకుంటున్నారు.చుట్టుపక్కల నివాసితులకు అవగాహన కల్పించి డ్రైనేజీ కాలువలు తీయడంలో ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు ఫెయిల్యూర్ అయినట్లు స్థానికులు అనుకుంటున్నారు.ఈ మురుగునీరులో ఆకుపచ్చటి పాకరచేరి చాలా దుర్గం వాసన వస్తుందని మా పిల్లల ఆరోగ్యం పట్ల భయంగా ఉందని చుట్టుపక్కల వారు అనుకుంటున్నారు.కొందరు యువకులు సోషల్ మీడియా సమూహంలో ఈ మురుగుపైన మెరీనా బీచ్, చిన్న చెరువు వ్యంగ్యమైన జోకులు వేసుకోవడం విశేషం. మండల కేంద్రంలో ప్రజా ప్రతినిధులు అధికారులు ఉన్నప్పటికీ ఈ సమస్యను పరిష్కరించకపోవడం పైన మతలబు ఏంటి అని స్థానికులు అనుకుంటున్నారు. కొందరు యువకులు కమ్యూనిటీ హాల్ లో సమావేశం నిర్వహించాలన్న, పోటీ పరీక్షలకు చదువుకోవాలన్న, ఉదయం వార్త దినపత్రికలు చదవాలన్న బయటి నుంచి వచ్చే ఈ దుర్గంధం వాసనను భరించలేకపోతున్నామని బాధపడుతున్నారు. చుట్టుపక్కల స్థానికులను ఒప్పించి డ్రైనేజీ కాలువలను నిర్మించి వెంటనే ఈ సమస్యకు పరిష్కారం చూపించాలని, మా ఆరోగ్యాలు మా పిల్లల ఆరోగ్యాలు కాపాడాలని ప్రజాప్రతినిధులను, అధికారులను వేడుకుంటున్నామని స్థానికులు అనుకుంటున్నారు. ఎన్నికల సమయాలలో ప్రతి సమస్యను పరిష్కరిస్తామని వాగ్దానం చేసిన స్థానిక ప్రజా ప్రతినిధులు నిమ్మకు నీరెత్తినట్లుగా ఉండడం, తూతూ మంత్రంగా సమస్య ఉన్న ప్రదేశానికి వెళ్లి చూసి మరల తిరిగి రావడం ఎంతవరకు సమంజసం అని అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు ప్రశ్నిస్తున్నారు.సమస్యను పరిష్కరించి మురుగునీరు లేకుండా చేయాలని అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు. బాధితులలో ఒకరైన రంజిత్ మాట్లాడుతూ ఇప్పటివరకు ఈ సమస్య పైన అధికారులను, ప్రజాప్రతినిధులను కలిసిన ప్రయోజనం లేకుండా పోయిందని అన్నారు. ప్రజావాణిలో ఫిర్యాదు చేసి ఒక నెల గడిచిన ఇప్పటివరకు అధికారుల్లో ఎలాంటి చలనం లేదని అన్నారు.

## కొండాపూర్‌లో వేస్టేజ్... ఇటుక పొడికి అనుమతి ఉందదా?

- మా దందా మా ఇష్టం అంటున్న అక్రమార్కులు
- మట్టి లారీలతో పాటు వేస్ట్ ఇటుక పొడిని అక్రమంగా తరలిస్తున్న వైనం
- దందాదారులు కాసులు చేసుకుని పర్యావరణాన్ని భ్రష్టు పట్టిస్తున్న అక్రమార్కులు
- ముప్పిరెడ్డిపల్లి బ్రిక్స్ పరిశ్రమ నుంచి కొండాపూర్ పారిశ్రామిక వాడలోకి అర్ధరాత్రి వరకు అక్రమ తరలింపు





**మనోహరాబాద్ మే 3 (జనంసాక్షి) :** మనోహరాబాద్ మండలంలోని జోరుగా వేస్ట్ ఇటుక పొడి అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా కొండాపూర్ పారిశ్రామిక వాడలోని ఓ ప్రైవేట్ పరిశ్రమకు అక్రమార్కులు అర్ధరాత్రి వరకు ఇటుకపొడిని తరలిస్తున్నారు. శనివారం పట్టపగలే అనుమతి ఉన్న మట్టి లారీలతోపాటు వేస్ట్ ఇటుక పొడి ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తూ మా దందా మా ఇష్టం అంటూ చెలరేగిపోతున్న అక్రమ వేస్ట్ ఇటుకపొడి దందాదారులు కాసులు చేసుకొని ఇష్ట వ్యవహారితో వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. దందా దారులు కాసులు చేసేసుకొని పర్యావరణాన్ని భ్రష్టు పట్టిస్తున్న అక్రమార్కులు ఆదివారం అధికారులకు సెలవు దినం కావడంతో రెచ్చిపోయిన అక్రమ వేస్ట్ ఇటుక పొడి ఇష్ట రాజ్యాంగ తరలిస్తూ హిస్టారీతిలో చెలరేగిపోతున్నారు. ఇలా నెల రోజులుగా కొనసాగుతున్న అధికారులు మాత్రం మొద్దు నిద్రపోయి ఏ మాకేం అవసరం అన్నట్లుగా వ్యవహరిస్తున్న తీరు కళ్ళకు కట్టినట్లుగా కనబడుతుంది. అధికారుల చేతివాటమే పట్టా పగలు ఈ దందా కొనసాగుతుందని పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి అయినప్పటికీ అధికారుల ముందట చెవిటోడి ముందు శంఖం ఊదినట్లుగా ఉన్నదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రోజు రోజుకు పరిశ్రమల సంఖ్య పెరగడం మట్టి తరలింపు అడ్డగోలుగా వెళుతున్న కర్మగారాలు అన్ని రకాల నిబంధనలు ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.

# వనపర్తి పట్టణ అభివృద్ధి ప్రజా ప్రభుత్వం ధ్యేయం

**- వనపర్తి మున్సిపల్ సర్వసభ సమావేశంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి - థై బజార్ రద్దు**

**వనపర్తి బ్యూరో మే 3 (జనంసాక్షి) :** మార్కెట్ రుసుము వసూలను రద్దు చేస్తు,వనపర్తి మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం చేశారు.వనపర్తి మున్సిపల్ సర్వసభ సమావేశంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, పాల్గొని మున్సిపల్ సర్వసభ సమావేశాల కీలక అంశాలు గురించి ప్రస్తావన, తీసుకు వచ్చి పారిశుధ్యం, నీటి సరఫరా, పట్టణ ప్రణాళిక, పన్నులు, వార్షిక బడ్జెట్, ఇందిరమ్మ ఇండ్లు, విద్యుత్ సంబంధ సమస్యలు, వంటి కీలకమైన పట్టణ నిర్వహణ అంశాలపై చర్చించారు. వనపర్తి పట్టణ అభివృద్ధి పైన అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి. నిర్లక్ష్యం వహించే అధికారులను సహించేది లేదని ఎమ్మెల్యే హెచ్చరించారు. వనపర్తి పట్టణ అభివృద్ధికి కౌన్సిలర్లు అధికారులు అందరు



కట్టుబడి పనిచేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి లత, వైస్ చైర్మన్ మధు గౌడ్, కమిషనర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపేందుకే ఉచిత కోచింగ్

**- టాస్క్ సిఓఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**





**వెల్దండ మే 03 (జనంసాక్షి) :** గ్రామీణ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువకుల జీవితాల్లో వెలుగులు నింపాలని ఎస్సై, కానిస్టేబుల్ ఉచిత కోచింగ్ సెంటర్ ప్రారంభించామని టాస్క్ సిఓఓ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. నిరుద్యోగులు ఉచిత శిక్షణను సద్వినియోగ పర్చుకోవాలని ఆయన అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఉచిత శిక్షణ కేంద్రాన్ని స్థానిక నాయకులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతకు ఉద్యోగాల సాధనలో ఆర్థిక అడ్డంకులతో ఎవరు ఆగిపోవద్దని ఉద్దేశంతో, హైదరాబాద్ ప్రభుత్వ అకాడమీలకు ధీటుగా వెల్దండ మండల కేంద్రంలో అనుభవజ్ఞులైన అత్యుత్తమ ఫ్యాకల్టీతో తరగతుల శిక్షణలు అందిస్తున్నామని, పరిసర ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగపర్చుకోవాలని సూచించారు.

# త్వరలోనే నేరడిగుంట గ్రామానికి వస్తా

**- గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి**
**- మంత్రి దామోదర రాజనర్సింహ**
**- మంత్రిని కలిసి వినతి పత్రం అందించిన సర్పంచ్ సాయికిరణ్**



**జోగుపేట, మే3(జనంసాక్షి) :** నేరడిగుంట గ్రామ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని, పెండింగ్ పనులు పూర్తి చేయిస్తానని, త్వరలోనే నేరడిగుంట గ్రామానికి వస్తానని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. నేరడిగుంట గ్రామాన్ని మంత్రి దామోదర దత్తత తీసుకున్న సందర్భంగా గ్రామ అభివృద్ధి కోసం నేరడిగుంట గ్రామ సర్పంచ్ వొగ్గు సాయికిరణ్ ఆదివారం హైదరాబాదులోని మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా మంత్రిని కలిసి అభివృద్ధి పనులపై మంత్రికి వినతిపత్రం అందించి మంత్రితో భేటీ అయ్యారు. గ్రామంలోని మౌలిక వసతులు, తాగునీటి సౌకర్యం, డ్రైనేజ్ వ్యవస్థ, అంతర్గత రహదారులు, శానిటేషన్, విద్యుత్ సమస్యలు, ఆరోగ్య సేవల మెరుగుదల వంటి పలు ముఖ్య అంశాలను వినతి పత్రం రూపంలో మంత్రి దృష్టికి సర్పంచ్ తీసుకెళ్లి వివరించారు.

గ్రామ అభివృద్ధికి సంబంధించి అన్ని అంశాలను సమగ్రంగా వివరించే విధంగా సర్పంచ్ ముందస్తుగా సిద్ధం చేసిన నివేదికను మంత్రికి సమర్పించగా, దానిని మంత్రి పరిశీలించిన సమస్యలపై సానుకూలంగా స్పందించారు. గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న సర్పంచ్ వొగ్గు సాయికిరణ్ ను మంత్రి అభినందించారు. సర్పంచ్ తెలిపిన సమస్యలు విని మంత్రి గ్రామంలోని పరిస్థితులు, ప్రజల ఇబ్బందులు, పెండింగ్ పనులపై వివరంగా చర్చించారు. పనులను ఆలస్యం చేయకుండా ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు మంత్రి ఆదేశించారు. మంత్రి ప్రత్యేకంగా పదేపదే సర్పంచ్‌ను ఉద్దేశించి గ్రామానికి సంబంధించిన ప్రతి విషయం మీద నాతో నిరంతరం టచ్‌లో ఉండాలి... ఎలాంటి అవసరం ఉన్నా వెంటనే నేరుగా నాకు తెలియజేయాలి అని స్పష్టంగా చెప్పినట్లు సర్పంచ్ తెలిపారు. పార్టీలకు అతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని మంత్రి పేర్కొన్నారని సర్పంచ్ తెలిపారు.

గ్రామ అభివృద్ధి అంశాలను స్వయంగా ముందుకు తీసుకెళ్లి ఉన్నత స్థాయిలో చర్చించడం ద్వారా పనులు వేగవంతం అవుతున్నాయని సర్పంచ్ తెలిపారు. గ్రామాన్ని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దే లక్ష్యంతో తనవంతు కృషి చేస్తానని, ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టనున్నట్లు సర్పంచ్ సాయికిరణ్ వెల్లడించారు.

ఈ భేటీ పూర్తిగా గ్రామ అభివృద్ధి దృష్ట్యా మాత్రమే జరిగిందని, రాజకీయ పరమైన ఎలాంటి ఇతర అర్థాలు లేవని సర్పంచ్ స్పష్టం చేశారు. తన పార్టీ పట్ల నిబద్ధతతోనే, గ్రామ అభివృద్ధి కోసం ప్రతి వేదికను వినియోగించడం తన బాధ్యత అని పేర్కొన్నారు. త్వరలోనే గ్రామంలో అభివృద్ధి పనులు ప్రారంభమై ప్రజలకు స్పష్టమైన మార్పు కనిపించేలా చర్యలు తీసుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం మంత్రికి సర్పంచ్ పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

## నేటి నుండి ప్రతి సోమవారం

# అలంపూర్ చౌరస్తాలో ఆర్డీఓ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహణ

**గద్వాల నడిగడ్డ,మే 3 (జనంసాక్షి);** అలంపూర్ చౌరస్తా వ్యవసాయ మార్కెట్ యార్డు కార్యాలయంలో ప్రతి సోమవారం ఆర్డీఓ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజావాణి ఉంటుందని,అన్ని శాఖలకు చెందిన డివిజన్ స్థాయి అధికారులందరూ అందుబాటులో ఉంటారని వివరించారు. ఈ కార్యక్రమం సజావుగా నిర్వహణ కోసం అలంపూర్ డిప్యూటీ తహసీల్దార్ వేణుగోపాల్ రెడ్డి, ఉండవెల్లి డిప్యూటీ తహసీల్దార్ జి.వెంకట రమణలను పర్యవేక్షణ అధికారులుగా నియమించినట్లు తెలిపారు. ప్రజల ఫిర్యాదులను సిజిజి ప్రజావాణి పోర్టల్‌లో నమోదు చేసి, అంగీకార పత్రం ఇవ్వడం, సంబంధిత శాఖలకు పంపించే ప్రక్రియను వీరు పర్యవేక్షిస్తారని తెలిపారు.సంబంధిత డిప్యూటీ తహసీల్దార్లు తమ మండలాల నుంచి కంప్యూటర్ ఆపరేటర్లను నియమించి వివరాలు వెంటనే తెలియజేయాలని సూచించారు. అలంపూర్, ఉండవెల్లి తహసీల్దార్లు కార్యక్రమం కోసం కంప్యూటర్లు, ప్రింటర్లు,



ఇంటర్నెట్, స్టేషనరీతో పాటు ప్రజలకు నీడ, కూర్చునే సౌకర్యం, తాగునీరు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు తమ విభాగాలకు చెందిన డివిజన్ స్థాయి అధికారులను తప్పనిసరిగా ఈ కార్యక్రమానికి హాజరు చేయాలని, వారు ప్రజల ఫిర్యాదులను స్వీకరించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి ఫిర్యాదుపై చర్యల నివేదికలు, మధ్యంతర సమాధానాలు, తుది నివేదికలను గరిష్ఠంగా 30 రోజుల లోపు పోర్టల్‌లో నమోదు చేయడం తప్పనిసరి అని ఆదేశించారు.

# పత్రిక స్వేచ్ఛ అంటే సమాజ స్వేచ్ఛ

**- ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవ శుభకాంక్షలు**
**- పలుస శంకర్ గౌడ్ జిల్లా అధ్యక్షులు సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా**



**శ్రీరంగాపూర్ మే 3 (జనంసాక్షి) :** ప్రతి సంవత్సరం మే 3వ తేదీన లిప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం జరుపుకుంటాము. 1993లో ఐక్యరాజ్యసమితి ఈ రోజును ప్రకటించింది. 1991లో నమీబియాలోని విండ్‌హోక్‌లో జరిగిన సమావేశంలో పత్రికా స్వేచ్ఛ కోసం చేసిన ప్రకటనకు గుర్తుగా ఈ రోజును ఎంచుకున్నారు. పత్రికా స్వేచ్ఛ అంటే ప్రభుత్వం లేదా ఇతర శక్తుల ఒత్తిడి లేకుండా, భయం లేకుండా వార్తలను సేకరించి, ప్రచురించే హక్కును పత్రికలకు కల్పించడమే పత్రికా స్వేచ్ఛ అని శంకర్ గౌడ్ అన్నారు. ఇది ప్రజాస్వామ్యానికి మూలస్తంభం. నిజాలను ప్రజల ముందు ఉంచడం, అధికారంలో ఉన్నవారిని ప్రశ్నించడం, సమాజంలో జరిగే అన్యాయాలను బయట పెట్టడం పత్రికల బాధ్యత అన్నారు. స్వేచ్ఛగా పనిచేసే పత్రికలు లేకపోతే ప్రజాస్వామ్యం బతకదు. ప్రజలకు నిజాలు తెలిస్తేనే సరైన నిర్ణయాలు తీసుకోగలరు. కుంభకోణాలు, అక్రమాలు బయటపడేది పత్రికల వల్లే. బాధితుల గొంతును ప్రపంచానికి వినిపించేది పత్రికలే అన్నారు. ఇప్పుడు జర్నలిస్టులపై దాడులు, బెదిరింపులూ, ఫేక్ న్యూస్, సెన్సార్‌షిప్ ఎక్కువైపోయాయి. చాలా దేశాల్లో నిజం రాసినందుకు జైలుకు వెళు‌న్నారు. డిజిటల్ యుగంలో తప్పుడు వార్తలు కూడా వేగంగా వ్యాపిస్తున్నాయి. పత్రికా స్వేచ్ఛను కాపాడుకోవడం కేవలం జర్నలిస్టుల పని కాదు. ప్రజలుగా మనం నిజమైన వార్తలను చదవాలి, ఫేక్ న్యూస్‌ను నమ్మకూడదు. నిజాయితీగా పనిచేసే జర్నలిస్టులకు అండగా నిలబడాలి అన్నారు. పత్రికా స్వేచ్ఛ అంటే సమాజ స్వేచ్ఛ. అది ఉంటేనే మన గొంతు వినిపిస్తుంది. ప్రజల పక్షనా నిలబాడే ప్రతి జర్నలిస్ట్‌కు ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవం శుభకాంక్షలు, వనపర్తి జిల్లా సాహితి కళావేదిక అధ్యక్షుడు పలుసా శంకర్ గౌడ్ తెలియజేశారు

# మండల పార్టీ అధ్యక్షులు రేసులో.. కృష్ణ గౌడ

**వెల్దుర్తి మే 3 (జనంసాక్షి) :** వెల్దుర్తి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుని రేసులో వెల్దుర్తి పట్టణానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కోదండ కృష్ణ గౌడ్ రేసులో ఉంటున్నట్లు టిఆర్ఎస్ వర్గంలో చర్చలు కొనసాగుతున్నాయి గత 26 సంవత్సరాలుగా కోదండ కృష్ణ గౌడ్ చేసిన సేవలు మరువలేనివని ఆయన సేవలు మరువలేనివని పార్టీ నాయకులు అంటున్నారు కృష్ణ గౌడ్2001 నాటి నుండి నేటి వరకు టిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతున్నాడు 2001 నుండి 2009 వరకు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా మరియు 2009 నుండి 2016 వరకు వెల్దుర్తి మండల పార్టీ అధ్యక్షులుగా సేవలందించి పార్టీ బలోపేతానికి ఎనలేని సేవ చేశాడు మలిదశ ఉద్యమకారుడుగా చురుకుగా పాల్గొని రాస్తారోకోలు రైలు రోకోలు హైవే దిగ్బంధనాలు సమ్మెలతో పాటు పలు కార్యక్రమాలలో పాల్గొని తన వంతు పాల్గొని కార్యక్రమాలను ముందుకు సాగించారు. 2016 నుండి 2019 వరకు మెదక్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులుగను సేవలందించారు. గత 26 సంవత్సరాలుగా ఒకే పార్టీలో సేవలందిస్తూ ప్రజలతో మమేకమై పార్టీ పిలుపుమేరకు పలు కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని. పార్టీ బలోపేతానికి కృషి కృషి చేస్తున్నాడు. తెలంగాణ అవతరణ కొరకు మలిదశ ఉద్యమకారుల్లో కృష్ణ గౌడ్ చేసిన సేవలు ఎన్నటికీ మరవలేవని పలువురు టిఆర్ఎస్ నాయకులు



చర్చించుకుంటున్నారు రానున్న మండల పార్టీ అధ్యక్షునిగా కృష్ణ గోని ఎన్నుకుంటే పార్టీ మరింత అభివృద్ధి పథంలో ముందుకెళుతున్నదని పలువురు సీనియర్ నాయకులు చర్చిస్తున్నారు,

## వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన వనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు తుడి మేగారెడ్డి



**శ్రీరంగాపూర్ మే 3 (జనంసాక్షి) :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన వనపర్తి శాసనసభ్యులు తుడి మేఘారెడ్డి మాట్లాడుతూ రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా రైతులకు పండించిన ప్రతి గింజ కూడా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర అమ్ముకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమోద్ రెడ్డి ,వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, ఢ వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ శ్రీహరి రాజు, వనపర్తి మాజీ డిసిసి అధ్యక్షుడు రాజేందర్ ప్రసాద్ యాదవ్ ,శ్రీరంగాపూర్ రాములు యాదవ్, ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## పోతేపల్లి గ్రామం అభివృద్ధి పథంలో ముందడుగు

**- గ్రామ సర్పంచ్ : తగుళ్ల కొండల్ యాదవ్**
**- సర్పంచ్‌కు ధన్యవాదాలు తెలియజేసిన గ్రామస్థులు**



**వెల్దండ మే 03 (జనంసాక్షి) :** వెల్దండ మండల పరిధిలోని పోతేపల్లిగ్రామ అభివృద్ధి పథంలో నడిపించడానికి కంకణం కట్టుకొని తనదైన శైలిలో నిత్యం ప్రజల్లో ఉంటూ జననేతగా పేరు ప్రతిష్టలు సంపాదించుకుంటున్న మన లిప్రియతమ నేత, గ్రామ సర్పంచ్ శ్రీ తగుళ్ల కొండల్ యాదవ్ గారు;లి తమ సొంత నిధులతో గ్రామ అభివృద్ధిలో భాగంగా ఎన్నో ఏళ్ల నుంచి భారీ వర్షాలు వచ్చి, మురికి కాల్వల నుండి దుర్వాసన వలన ప్రజల ఇబ్బందులను ఎదుర్కొంటున్నరూ, అందరికీ తెలిసిందే ప్రజలకు ఏ సమస్య రాకుండా ఈరోజు గ్రామ సర్పంచ్ కొండల్ యాదవ్ కృషివల్లే డ్రైనేజ్ నిర్మాణాలు వేగవంతంగా పనులు పూర్తి కావడం జరిగింది. అలాగే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామంలో తాగునీటి ఎద్దడిని నివారించడానికి, గ్రామ సర్పంచ్ కొత్త మోటర్ కొని గ్రామ ప్రజలకు మంచినీరు అందజేయడం జరిగింది. ఆది వారం రోజు గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్స్, BRS పార్టీ నాయకులు కొబ్బరికాయలు కొట్టి గ్రామ అభివృద్ధిలో పాల్గొనడం జరిగింది. తము కోరగానే సమస్యను పరిష్కరించిన సర్పంచ్ గారికి గ్రామవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ & వార్డ్ మెంబర్స్, BRS పార్టీ నాయకులు బాలయ్య గౌడ్, మార్కండేయుడు, ఎగిరిశెట్టి శివ, వావిళ్ళ యాదగిరి, బాలు యాదవ్, చిన్న సైదయ్య, తిరుపతయ్య, వరుణ్, మహేష్, మట్టయ్య, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా రైతులకు అవగాహన

**అమరచింత,(జనంసాక్షి):**మండలంలోని ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులలో భాగంగా 04-05-2026 సోమవారం రోజున రైతు వారోత్సవం కార్యక్రమం లను రైతు వేదిక కార్యాలయంలో నిర్వహించబడును. కావున ఉదయం 8:30 నిమిషములకు రైతులకు అవగాహన కల్పించబడును నేల ఆరోగ్య పరిరక్షణ సమతుల ఎరువుల వినియోగం సహజ వ్యవసాయం నాణ్యమైన విత్తనాల వినియోగం పంట రుణాలు వ్యవసాయ యాంత్రీకరణ వంటి అంశాలపై రైతులకు శాస్త్రీయ పద్ధతుల్లో అవగాహన కల్పించడం కోసం నిర్వహించబడును. కావున రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు సూచనలు రైతులు అందిపుచ్చుకుని ,మెరుగైన దిగుబడులు సాధించాలని మండల ఏవో అరవింద్ ఒక ప్రకటన లో తెలిపారు.

## జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలిపిన రతంగ్



**నారాయణపేట మే 3,(జనంసాక్షి):** జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా జర్నలిస్టులకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే.రతంగ్ పాండురెడ్డి ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు.సామాజిక మార్పుకు,ప్రజా చైతన్యానికి దోహదం చేసేవి పత్రికలేనని అన్నారు. సమాజంలోని సంబందా వర్గాల సమస్యలను ఆకర్షించి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న విలేకరులకు జాతీయ పత్రికా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.

## పాగుంటలో మూడు గడ్డివాములు దగ్ధం



**కేటీదొడ్డి, మే 03 (జనంసాక్షి):** కేటిదొడ్డి మండల పరిధిలోని పాగుంట గ్రామంలో ఆదివారం ఉదయం మూడు గడ్డివాములు దగ్ధమయ్యాయి. గ్రామానికి చెందిన గోపాల్, జగ్గప్ప, స్వామి గ్రామ శివారులో పశువుల మేత కోసం మూడు గడ్డివాములు వేసుకున్నారు.సమీప పొలంలో రైతు వరికొయ్యలను కాల్చే క్రమంలో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి గడ్డివాములకు వ్యాపించాయి. ఈ ఘటనలో గోపాల్, జగ్గప్ప, స్వామి అనే రైతులకు చెందిన 3 గడ్డివాములు దగ్ధమయ్యాయి. స్థానికులు బిందెలతో నీటిని చల్లి మంటలను ఆర్పివేసేందుకు ప్రయత్నం చేశారు. మంటలు పక్కనున్న గడ్డి వాములకు విస్తరించకుండా అదుపుచేశారు. సుమారు రూ. 1.20 లక్ష వరకు ఆస్తి నష్టం జరిగినట్లు, ప్రభుత్వపరంగా ఆదుకోవాలని బాధిత రైతులు కోరారు. సంఘటన స్థలాన్ని కేటీదొడ్డి పోలీసులు పరిశీలించారు.

## ఎల్లమ్మ పండుగ కోసం విరాళం అందజేత

**- బిజేపి మండల అధ్యక్షులు : కుర్మిద్దె యాదగిరి**



**వెల్దండ మే 03 (జనంసాక్షి) :** వెల్దండ మండలంలోని గుండాల గ్రామంలో నిర్వహిస్తున్నటువంటి శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి పండుగ కోసం వెల్దండ బిజెపి పార్టీ మండల అధ్యక్షులు కుర్మిద్దె యాదగిరి తనవంతు సాయంగా 5216 రూపాయలు విరాళం గ్రామ ఎల్లమ్మ కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో గుండాల గ్రామ ప్రజలు కొమ్ము అంజయ్య, కొమ్ము ఆంజనేయులు, వినయ్, జగన్, కృష్ణ, గెల్వయ, మాధవులు, శేఖరయ్య, లింగం, రామస్వామి, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రీ ఫైర్ బ్యాటరీ బ్లాస్ట్ బాలుడికి తీవ్ర గాయాలు



**శివ్వంపేట మే 3 (జనంసాక్షి):** ఫ్రీ ఫైర్ 9 వాట్స్ బ్యాటరీ పేలి బాలుడి చేతి వేలు తెగిపడ్డ సంఘటన మండల కేంద్రమైన శివ్వంపేటలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన రాజ్‌పేట శివతేజ్ 10 సంవత్సరాలు 4వ తరగతి చదువుతున్న విద్యార్థి మధ్యాహ్న సమయంలో విద్యుత్ బోర్డులో చార్జింగ్ పెట్టే సమయంలో అకస్మాత్తుగా 9 వాట్స్ ఫ్రీ ఫైర్ బ్యాటరీ పేలడంతో చేతివేలు తెగపడ్డాయి. అధిక రక్తస్రావం కావడంతో కుటుంబ సభ్యులు వెంటనే అప్రమత్తమై బాలుడిని కొంపల్లిలోని హర్ష ఆసుపత్రికి తరలించి అక్కడి వైద్యులు బాలుడి చేతికీ శస్త్ర చికిత్స చేశారు.

## బీఎస్పీ తెరాస నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

**- కండువా కప్పి స్వాగతించిన ఎమ్మెల్యే మెగా రెడ్డి**



**శ్రీరంగాపూర్ మే 3 (జనంసాక్షి) :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో పర్యటించిన ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి పర్యటన అనంతరం అంబేద్కర్ కాలనీకి చెందిన బహుజన సమాజ్వాద్ పార్టీ నాయకులు కేశపాగ నాగేష్ మరియు తెరాస పార్టీ నాయకులకు జమున్న గారి లక్ష్మన్న గారు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసినటువంటి అభివృద్ధిని చూసి అలాగే వనపర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి చేస్తున్నటువంటి సేవలను చూసి మేము ఆకర్షితులమై స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోవడం జరిగింది. ఇకముందు నుండి మేము కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పార్టీ ఆదేశాలు పాటిస్తూ పని చేస్తామని వారు మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## విద్యుత్ వైర్లు తగిలి గడ్డివాము దగ్ధం



**ధరూర్ మే 3 (జనంసాక్షి);** ధరూర్ మండలం జాంపల్లి గ్రామ శివారులో అదివారం ట్రాక్టర్ పై తరలిస్తున్న గడ్డి విద్యుత్ వైర్లు తగిలి దగ్ధమైంది. గద్వాల మండలం కొండపల్లి గ్రామం చెందిన రైతులు పశువుల కోసం గడ్డిని జాంపల్లి గ్రామంలో కొనుగోలు చేసి ట్రాక్టర్‌పై తరలిస్తుండగా జాంపల్లి గ్రామ శివారులో గల ర్యాలంపాడు కాలువ సమీపంలో కిందికి వేలాడుతున్న విద్యుత్ వైర్లు తగిలి మంటలు వ్యాప్తి చెందాయి. దీంతో డ్రైవర్, పాడి రైతులు తప్పించుకోగ గడ్డివాము పూర్తిగా కాలిపోయింది. అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజిన్ సాయంతో మంటల ఆర్పేందుకు యత్నిస్తున్నారు. గంటకు పైగా ఆ రోడ్డులో రాకపోకలు నిలిచిపోయాయి. బాధిత పాడి రైతులకు ఆర్థికసాయం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

## ఘనంగా హజ్ యాత్రికులకు సన్మానం



**మక్తల్, మే 3 (జనంసాక్షి) :** స్థానిక పట్టణంలోని రహమత్ మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్ యజమాని ఎండి రఫీక్, వారి తండ్రి పవిత్ర హజ్ యాత్రకు బయలుదేరుతున్న సందర్భంగా మక్తల్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ పవిత్ర యాత్రకు వెళుతున్న తండ్రీ కొడుకులను అభినందిస్తూ, వారి ప్రయాణం సుఖమయంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మక్తల్ అసోసియేషన్ సభ్యులు కొండా విజయ్ కుమార్, ఖాజా మైనుద్దీన్, నాగేందర్ గుప్తా, డి.సుధాకర్, అశోక్ కుమార్, మధుసూదన్ రెడ్డి, ఉమాకాంత్ తదితరులు పాల్గొన్నారు. యాత్రికులకు శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో చేసే హజ్‌యాత్ర అందరికీ క్షేమదాయకంగా ఉండాలని, సమాజంలో శాంతిసౌభ్రాతృత్వాలు వర్ధిల్లాలని కోరారు. ఈ సన్మాన కార్యక్రమం పట్ల ఎండి రఫీక్, వారి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## వీరభద్ర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మంత్రి దామోదర రాజనర్సింహా



**టేక్మాల్, మే 3 (జనంసాక్షి) :** టేక్మాల్ మండల పరిధిలోని బొడ్మట్‌పల్లి లోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో కళ్యా ణ మహోత్సవం సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ అవినాష్ కుమార్, మండల కాంగ్రెస్ నాయకులు నిమ్మ రమేష్, మాన్ కిషన్, మజార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లతో పేదోని కళ నెరవేర్చింది

- అట్టహాసంగా ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం



**చిన్నశంకరంపేట, మే 3(జనంసాక్షి):** అట్టహాసంగా ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవాలు జరిగాయి. మండల పరిధి జంగరాయి గ్రామంలో నిరుపేదలు ఇందిరమ్మ ఇండ్ల కింద ఇండ్లు మంజూరు కాగా ఇల్లు కట్టుకొని ఆదివారం గ్రామ సర్పంచ్ జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు ఆవుల గోపాల్ రెడ్డి ప్రారంభించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంది రమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.బిఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామాలలో ఒక ఇల్లు కూడా నిర్మించలేదని, తమ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అందుకే నిరుపేదలకు ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఇండ్లను ప్రారంభిస్తున్నట్లు తెలి పారు. మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు సహకారంతో మండలంలోని గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లు మరిన్ని మంజూరికి కృషి చేస్తామని తెలిపారు.రెండో విడత ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ ప్రక్రియలు జరగ నున్నాయని తెలిపారు.

## బెజ్జంకి నూతన ఎస్సైగా తోట తిరుపతి బాధ్యతలు స్వీకరణ

**బెజ్జంకి,మే03,(జనంసాక్షి):** బెజ్జంకి పోలీస్ స్టేషన్ లో నూతన ఎస్సైగా తోట తిరుపతి ఆదివారం బాధ్య తలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియం త్రణ, ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ విధులు నిర్వహిస్తానని తెలిపారు. ప్రజలకు మెరుగైన పోలీ సింగ్ అందించేందుకు కృషి చేస్తానని, అన్ని శాఖలతో సమన్వయంతో పనిచేస్తానని అన్నారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు ఫ్రెండ్లీ పోలీసింగ్ కు సహకారం అందించాలని ఎస్సై తోట తిరుపతి అన్నారు.




## నేడు రైతు వారోత్సవాలు



**శివ్వంపేట మే 3 (జనంసాక్షి):** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా ఈ నెల 4 నుండి 9 వరకు శివ్వం పేట మండలంలో రైతు వారోత్సవాలు నిర్వహించ నున్నట్లు మండల వ్యవసాయ అధికారి లావణ్య ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేల ఆరోగ్య పరిరక్షణ, సమతుల ఎరువుల వినియోగం, ప్రత్యామ్నాయ పంటల సాగు, సహజ వ్యవసాయం, నాణ్యమైన విత్తనాల వినియోగం, పంట రుణాలు అలాగే సౌర విద్యుత్ కేంద్రాలు అలాగే పిఎం కుసుమ్, వ్యవసాయ యాంత్రీకరణ వంటి అంశాలపై రైతులకు శాస్త్రీయ పద్ధతుల్లో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. సోమవారం నాడు ఉదయం 9 గంటలకు అన్నీ రైతు వేదికల్లో నేల ఆరోగ్య పరిరక్షణ, సమతుల ఎరు వుల వినియోగం, ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కాబ ట్టి రైతులు పెద్దసంఖ్యలో పాల్గొని వ్యవసాయ శాఖ అధికారులు అందించే సలహాలు, సూచ నలు, మెలుకువలు నేర్చుకొని మెరుగైన దిగుబడులు సాధించాలని లావణ్య విజ్ఞప్తి చేశారు.

## రాజలింగం దశదిన కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే, ప్రముఖులు



**శివ్వంపేట మే 3 (జనంసాక్షి) :** మండల సీనియర్ నాయకులు బొడ్డు రాజలింగం మృతి బాధాకరమని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి పేర్కొన్నారు.శివ్వంపేట మాజీ ఎంపీటీసీ బొడ్డు వీరమణి భర్త బొడ్డు రాజలింగం పది రోజుల క్రితం గుండెపోటుతో మరణించగా ఆదివారం జరిగిన దశదిన కార్యక్రమానికి పార్టీ ముఖ్య నాయకులతో కలిసి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాధిత కుటుంబాన్ని పరామర్శించి, సానుభూతి వ్యక్తపరిచి, రాజలింగం చిత్రపటానికి పుష్పాలు సమర్పించి, అంజలి ఘటించారు. ఆ తర్వాత రాజలింగం కుమారులు శివ్వంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బొడ్డు రవి, ఆర్టీసీ అర్ఎం బొడ్డు రాజులతో మాట్లాడుతూ మనోధైర్యం తో ఉండాలన్నారు. ఈ సమయంలో ఆమె వెంట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, జడ్పీ మాజీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, నాయ కులు యధాగౌడ్, శ్రీశైలం యాదవ్, రాజేందర్ నాయక్ తదితరులు ఉన్నారు.

## కళ్లలో కారం కొట్టి పుస్తెలతాడు చోరీ



**రాయికోడు, మే 3, (జనంసాక్షి) :** గొర్రెలను మేపుతున్న మహిళ కళ్లలో కారం కొట్టి మెడ నుంచి మూడు తులాల పుస్తెలతాడు చోరీ చేసిన సంఘటన మండల పరిధిలోని ఔరంగానగర్ గ్రామ శివారులో ఆదివారం చోటు చేసుకుంది. రాయికోడ్ ఎస్సై చైతన్య కిరణ్ కథనం ప్రకారం ఔరంగ నగర్ గ్రామానికి చెందిన కొల్లూరు రాజు భార్య కొల్లూరు లక్ష్మి (33) కులము గొల్ల అనే మహిళ ఆదివారం మధ్యాహ్నం సమయంలో చెర్ల రాయిపల్లి శివారులోకి గొర్రెలను మేపడానికి వెళ్ళింది అన్నారు. ఆ సమయంలో ఒంటరిగా ఉన్న మహిళలను చూసి గుర్తు తెలియని ఒక యువకుడు ఎర్ర షర్టు పాయింట్ వేసుకొని బైక్ పై వచ్చారన్నారు. ఆ మహిళతో నమ్మించినట్లు కొన్ని మాటలు నమ్మబలికి అకస్మాత్తుగా కళ్లలో కారం చల్లి ఆమె మెడలో ఉన్న మూడు తులాల బంగారు గొలుసులు లాక్కెళ్ళాడన్నారు. సంఘటన స్థలాన్ని ఎస్సై చైతన్య కిరణ్ తన సిబ్బందితో కలిసి వెళ్లి విచారణ జరిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని నేరస్థుని త్వరలోనే పట్టుకుని శిక్షిస్తామని ఎస్సై తెలిపారు. మహిళలు ఒంటరిగా వెళ్లేటప్పుడు ఎవరు కూడా తమ తమ మెడలో విలువైన బంగారు వస్తువులు వేసుకొని వెళ్లరాదని అనుమానించులు ఎవరైనా కనిపించినచో వెంటనే తమకు సమాచారం అందించాలని ఆయన సూచించారు.

## పేదల రక్తం తాగుతున్న బిజెపి ప్రభుత్వం



**వెల్దుర్తి మే 3 (జనంసాక్షి) :** కేంద్ర ప్రభుత్వం పేదల రక్తం తాగుతుండ దని ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగియ డంతో ధరలు అమాంతం పెంచి పేదల నడ్డి విరుస్తుందని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్య క్షులు హను మన్న గారి నరేందర్ రెడ్డి అన్నారు ముఖ్యంగా ఒకేసారి కమర్షియల్ సిలిండర్లపై 993 రూపాయల ధరల ను పెంచి వినియోగదారుల నడ్డి విరుస్తుందన్నారు అలాగే పేదల వాడుకుని ఐదు కేజీల సిలిండర్ పై గతంలో ఎన్నడూ లేని విధంగా 261 రూపాయలు ధరలు పెంచి సామాన్యుని జేబు చిల్లులు పడే విధంగా కేంద్రం వ్యవహరిస్తుందని రానున్న రోజుల్లో డొమెస్టిక్ సిలిం డర్ పై 50 రూపాయలు పెంచేయోచన్ ఉన్నట్లు అలాగే రానున్న రోజుల్లో డీజిల్ పెట్రోల్ పై సుమారు అయిదు రూపాయలు వడ్డిస్తు న్నట్లు తెలిపారు దీనికి త్వరలోనే ప్రజలు కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని రానున్న ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగరవేయడం ఖాయమని ఆయన అన్నారు.

## నర్సాయపల్లిలో ఘనంగా బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం



**చేర్యాల/మద్దూరు మే 03 (జనంసాక్షి):** మద్దూరు మండలం నర్సయ్య పల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ప్రతిష్ఠాపన కార్యక్ర మంలో భాగంగా ఎమ్మెల్యే పల్లా గ్రామ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామస్తుల సంక్షేమం కోసం ప్రార్థించారు. అనంతరం ఎమ్మెల్యే పల్లా మాట్లాడారు. గ్రామం సుఖ సంతోషాలతో కళకళ లాడాలని ఆకాంక్షించారు. గ్రామ సంప్రదాయాలు, ఆచారాలను కాపాడుతూ గ్రామాభివృద్ధి దిశగా ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు.

## సతీమణి దూరమై.. బాధతో ..



**పాపన్నపేట, మే 3 (జనం సాక్షి) :** క్రిమిసంహారక మందు సేవించి ఓ వ్యక్తి మృతి చెం దిన సంఘటన మెదక్ జిల్లా యూసుఫ్‌పేట గ్రామంలో ఆదివారం వెలుగు చూసింది. ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన శ్రీరాం సాయిలు (48) వ్యవసాయం చేసు కుంటూ జీవనం సాగిస్తున్నాడు. కొన్ని రోజుల క్రితం ఆయన సతీమణి అనుసమ్మ అనారోగ్యంతో మృతి చెందిది. రెండు రోజుల క్రితం బంధువుల ఇంటికి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. ఆదివారం తన వ్యవసాయ పొలంలో క్రిమిసంహారక మందు సేవించి వాంతులు చేసుకొని కింద పడి ఉన్నాడు. అటుగా వెళ్లిన స్థానికులు గమనించి కుటుంబీకులకు సమాచారం అందించారు. మృతుడి కుమారుడు సాయిరాం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు.